19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 27 జూన్ 2025 పేజీలు : 8

## మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం




**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 26:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని (ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం) పురస్కరించుకుని, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో ఈరోజు 2 కిలోమీటర్ల మేర ర్యాలీని నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం.ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించగా, కరీంనగర్ కలెక్టరేట్ నుండి ప్రారంభమై, ప్రతిమ మల్టీప్లెక్స్ జంక్షన్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ శ పమేలా సత్పతి, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఉన్నత అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్లు, పోలీసులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం, కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నందు "సే నో టు డ్రగ్ – సే ఎస్ టు లైఫ్" అనే -2లో

# అందరి భాగస్వామ్యంతోనే మత్తుపదార్థాల నిర్మూలన

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**-డ్రగ్స్, గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు.**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**-జగిత్యాలలో మాదకద్రవ్యాల నిర్ములన అవగాహన ర్యాలీ**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 26 :** అందరి భాగస్వామ్యంతోనే మత్తుపదార్థాల పూర్తిస్థాయిలో నిర్మూలన సాధ్యమని, డ్రగ్స్, గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టేడియం వరకు కొనసాగింది. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి, యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న చాలావరకు నేరాలు మత్తు పదార్థాలకు బానిస అయిన వారు చేసినవే అని మత్తు పదార్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ ఉజ్వల భవిష్యత్తును కోల్పోతున్నారని, యుక్త వయస్సులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంటుందని, చెడు అలవాట్లను దూరం చేసుకొని మంచి అలవాట్లను ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి రాగలుగుతారన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ కళాబృందం జిల్లా లో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు అమ్మడం, సేవించడం రెండు నేరమన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని వివిధ శాఖల అధికారులతో కలిసికట్టుగా పని చేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. అదనపు కలెక్టర్ బిఎస్.లత, డిడబ్ల్యూఓ డా.నరేష్, డిఎంహెచ్ఓ ప్రమోద్, ఆర్డీఓ మధుసూదన్, డిఎస్పీ రఘు చందర్,డిఈఓ రాము, కమిషనర్ స్పందన, అధికారులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 26 :** జగిత్యాల పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణంలోని 15వ వార్డులో గల ఎస్ కెఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ.2.50కోట్లతో నిర్మించే వాటర్ ట్యాంకుకు శంకుస్థాపన చేశారు.అంతకుముందుకు ఎమ్మెల్యే డా.సంజయ్ ఎన్సిసి సభ్యుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ఎన్ఆర్ కళాశాల ప్రారంభమై ఏళ్లు పూర్తి కావడం ఆనందదాయకమని, విద్యశాఖ అనుమతులతో కళాశాల ప్రాంగణంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామని, ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా, కలుషితం కాకుండా చూడాలన్నారు. డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. డిగ్రీ కళాశాలకు స్థలాన్ని ఇచ్చిన కాసుగంటి నారాయణరావు విగ్రహ ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. కమిషనర్ స్పందన, ప్రిన్సిపల్ డా.అశోక్, నాయకులు గోలి శ్రీనివాస్, తోట మల్లికార్జున్, ఆడువాల లక్ష్మణ్, బద్దం జగన్, అనిల్, ప్రభాకర్రావు, ఏవో శ్రీనివాస్, డిఈ వరుణ్, అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 26 :** ఫుట్బాల్ విశ్వ క్రీడని మరియు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకత కల్గిన క్రీడగా ఖ్యాతిచెందినదని ముఖ్యంగా ఈ క్రీడలో పాల్గొనడానికి యువకులు మరియు విద్యార్థులు ఆసక్తి చూపుతారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫుట్బాల్ అతి పురాతనమైన క్రీడా అని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు విద్యార్థుల్లో విశ్వాసం నింపడానికి క్రీడల పట్ల దృష్టి మళ్లించడా నికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్నా మని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం గ్రామంలో గల ఫుట్బాల్ మైదానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ వారు నిర్వహించిన టువంటి అంతర్ జిల్లా బాలుర ఫుట్బాల్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె. రిషిరెడ్డి, 9వ తరగతి మరియు జి. హేమంత్ జాదవ్, 10వ తరగతి, సబ్-జూనియర్ విభాగంలో -2లో

# ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ

**-ఎమ్మార్పీఎస్ రూరల్ మండల అధ్యక్షుడు దాసరి సతీష్ మాదిగ**
**ఎమ్మార్పీఎస్ నేత నక్కసతీష్ మాదిగ**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల్ల, జూన్ 26 :** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మల్యాల జీవన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు దాసరి సతీష్, సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ హాజరై..మాట్లాడుతూ..పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 07న గ్రామ గ్రామాన జండా గద్దలు నిర్మించాలిని కోరారు.అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం భారతదేశంలో సామాజానికి సేవ చేయడం కోసమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, మరో పోరాటానికి శ్రీకారం చుట్టబోతున్నారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువాల లక్ష్మణ్, దుమల రాజేష్,మల్యాల పెద్దిరాజాం,కలల లచ్చం,నక్క వంశీ,ఒడ్డెమ్ శ్రవణ్, దగుల యోగేందర్,నక్క విష్ణు,నక్క అభి, చందు, రిషి,తదితరులు పాల్గొన్నారు.

# పాలభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 26 :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, ఐటీ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావులకు రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ పూర్తిస్థాయిలో రైతు భరోసా అందజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి రైతులందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పాలాభిషేకం చేసి,టపాసులు కాల్చి,స్వీట్లు తినిపించుకొని కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు రైతుభరోసా సంబరాలుచేసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో రైతుల కోసం నిజంగా ఆలోచించిన పార్టీ కాంగ్రెస్ ఒక్కటే.వ్యవసాయం అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే వ్యవసాయం.ఇది చరిత్ర పుటల్లో చిరస్థాయిగా మిగిలిపోతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ముఖ్యమంత్రి నాయకత్వంలో 21,000 కోట్ల రైతు రుణమాఫీ 9 రోజుల్లో 9,000 కోట్లు రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా రూపంలో జమ భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 చొప్పున నేరుగా ఖాతాల్లోకి ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే చేయగలిగింది. రైతుల పండుగకు కారణమైన మా ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించండి రైతును రాజు చేయడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్, మాజీ ఎంపిటిసి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్,మాజీ సర్పంచ్ బుడత సుదర్శన్,మాజీ ఎంపిటిసి సింగరపు అశోక్,కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,యండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్ మొగలి రాజేందర్,తోగిటి నాగరాజు ఎట్టెం మల్లేశ్,పిట్టల వెంకటేష్,శ్రీనివాస్,రెండ్ల వెంకటేష్,కనుక దినేశ్ కిసాన్ సేల్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 26 :** వైశ్య కుల గురు వామనశ్రమ మహా స్వామీజీ వైశ్య గురు మఠం వారణాసి, హాల్దిపూర్ కర్ణాటక వారి శ్రీ విశ్వా వాసునామ సంవత్సర 22వ చతుర్మాస వ్రతం కరపత్రాన్ని గురువారం వామనాశ్రమ గురుసేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు మైలారపు లింబాద్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 10 నుండి సెప్టెంబర్ 7 వరకు 22వ చతుర్మాస వ్రతం గుంటూరులో జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గురు సేవా సమితి కార్యదర్శి సాయి ఈశ్వర్, మెట్ ప ల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యదర్శి ఎల్మీ రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీ నారాయణ, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 26 :** పట్టణంలోని 25 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో వార్డులోని పలు వీదుల్లో డ్రైనేజీల సమస్య తీవ్రంగా ఉన్నందున వాటిని గుర్తించి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ కి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వారి వెంట వార్డ్ నాయకులు జహీద్ సాబ్, ముదస్సర్, మొహ్సిన్, అబూబాకర్ అక్బర్ లు తదితరులు వున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**-అంతర్జాతీయ మాదకద్రవ్యా దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (26) :** నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యా దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని కోమటికోండా పుర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులచే స్కిట్ (నాటిక),ప్లకార్డ్స్ లను ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భం గా విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపా ధ్యాయులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నేటి యువత పోకడ చూస్తుంటే జీవిత మంటేనే మత్తు. మత్తులోనే వుంది గమ్మత్తు అనుకుంటు న్నారు. నిజానికి జీవితమంటే మత్తు కాదు.జీవితాన్ని చిత్తు,చిత్తుగా ఓడించేది మత్తు అనే నిజాన్ని తెలుసుకోవాలి నేటి యువత. ఈ విధంగా యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గంలో నడిపి స్తున్న దురాలవాట్లలో గంజాయి, హెరాయిన్,కొకైను, మార్ఫిన్, ఆల్కహాల్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదని తెలిపారు. చివరగా విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న మన తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, నర్మదా, జ్యోష్ణ, రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దు

**-డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే లక్ష్యం**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 26 :** యువత డ్రగ్స్ కు బానిసలై తమ విలువైన జీవితాన్ని కోల్పోవద్దని డ్రగ్స్ సహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం అంటీ డ్రగ్స్‌డేలో భాగంగా విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలోని వివిధ కూడలిలో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు.అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు,యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,చక్కటి విద్యా భ్యాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గంజాయి రహిత సమాజం మనందరిబాధ్యత అని తెలి పారు.డ్రగ్స్,గంజాయిని నిర్మూలించేం దుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహ రించి డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు ,యువతకు,విద్యార్థులకు పిలుపు నిచ్చారు.డ్రగ్స్‌ను వినియోగించి సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రాను రాను ఆరోగ్యం క్షీణిస్తుందని వివరిం చారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకం గానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించిన విక్రయించిన తరలించన తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజంతో మన రాష్ట్రం అలాగే దేశం ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ లు అరిఫ్ ,నరేశ్ సిబ్బందితోపాటు ఉపాధ్యాయులు దేహగం గణేష్,రావులపల్లి శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్‌లో "ఇంటి యజమాని పేరు" గల్లంతు

**-పిర్యాదు చేసినా పట్టించుకోని పంచాయతీ అధికారులు**
**-అసత్యపు సమాచారం ఇచ్చిన ఎంపీఓ అఫ్జల్ మియా**
**-పంచాయతీ కమీషనర్ వరకు వెళ్లినా... పరిష్కాం కాని సమస్య**
**-పోలీసులకు కూడా పిర్యాదు చేసిన బాధితుడు**

**చురకలు విలేఖరి,బుగ్గారం, జూన్, 26 :** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ రికార్డుల ఆన్ లైన్ లో ఇంటి యజమాని పేరు గల్లంతు అయ్యింది. బాధితుడు చుక్క గంగారెడ్డి గురువారం విలేఖరులకు తెలిపిన కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బుగ్గారం గ్రామ పంచాయతీ పరిధిలో 9-14/8/3 నంబర్ గల ఇల్లు భార్య భర్తల ఇద్దరి పేరున ఉమ్మడి ఆస్థిగా కలదు. తన కుమార్తె వివాహం కోసం ఆ ఇంటి పై ఋణం తీసుకునేందుకు ఇద్దరి పేర్లతో అప్పటి పంచాయతీ కార్యదర్శి నరేందర్ 2023 లోఓనర్షిప్ సర్టిఫికెట్ కూడా జారీ చేశారు. బ్యాంక్ లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగా ఆన్ లైన్ లో కేవలం తన భార్య పేరు ఒక్కటి మాత్రమే ఉండి తన పేరు గల్లంతు అయింది. దీనితో బ్యాంకు అధికారులతో పాటు బాధితుడు చుక్క గంగారెడ్డి అవాక్కయ్యారు. తనకు బ్యాంక్ లోన్ రాకుండా పోవడమే కాకుండా కుమార్తె వివాహం కూడా ఆగిపోయే పరిస్థితి ఏర్పడ్డది. బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగాన్ని బయటకు తీసి ఉన్నతాధికారులకు, న్యాయస్థానాలకు పిర్యాదులు చేసినందులకే కుట్రతో తన పేరు తొలగించారని చుక్క గంగారెడ్డి విలేఖరులతో ఆరోపించారు.స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కైన అప్పటి పంచాయతీ కార్యదర్శి నరేందర్ ఉద్దేశ్య పూర్వకంగానే తన ఇంటి నంబర్ పై ఆన్ లైన్ రికార్డులలో తన పేరు తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు ఏండ్ల నుండి నరేందర్ దృష్టికి, సంబంధిత పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎన్ని పిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. ఆన్ లైన్ లో ఇంటి యజమానిగా తన పేరు నమోదు చేయాలని మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియాకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఆయన కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తప్పు చేసిన పంచాయతీ కార్యదర్శి నరేందర్ ను, కుట్రదారులైన గ్రామ పంచాయతీ పాలకులను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఎంపివో అఫ్జల్ మియా ఉద్దేశ్య పూర్వకంగా ఆర్టీఐ ద్వారా కూడా పొంతన లేని, తప్పుడు సమాచారం ఇచ్చారని ఆయన ఆవేదన చేశారు. ఎప్పుడో పని చేసి బదిలీ పై వెళ్ళిపోయి ఆ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన మహబూబ్ పాషా నే 2019లో మీ పేరు ఆన్ లైన్ లో తొలగించారని తప్పుడు, అసత్యపు సమాచారం ఇచ్చాడని సూచించారు. 2019 లో మహబూబ్ పాషా నే రికార్డులలో నా పేరు తొలగిస్తే 2023 లో ఉన్న పంచాయతీ కార్యదర్శి నరేందర్ ఉమ్మడి అస్థిగా ఇద్దరి పేరున ఓనర్షిప్ సర్టిఫికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తే ఎంపీవో అఫ్జల్ మియా ముఖం చాటేశారని వివరించారు. తన సమస్య పరిష్కారం కోసం మండల పంచాయతీ అధికారి నుండి జిల్లా పంచాయతీ అధికారి ద్వారా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ హైదరాబాద్ వరకు ప్రతిపాదనలు తీసుకెళ్ళి ఈ సమస్య పరిష్కారం చేయాలని బాధితుడు చుక్క గంగారెడ్డి కోరడం జరిగిందన్నారు. పంచాయతీ రాజ్ కమీషనర్ దృష్టికి వెళ్లి రెండు నెలలు గడుస్తున్నా.... గత రెండు ఏండ్ల నుండి ఈ సమస్య పై బాధితుడు న్యాయ పోరాటం చేస్తున్నా.... అధికారులు పరిష్కారం చేయడం లేదన్నారు. ఆన్ లైన్ లో తన పేరు యధావిధిగా నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక పోలీస్ అధికారులకు సైతం ఇట్టి విషయంపై పిర్యాదు చేస్తూ పంచాయతీ కార్యదర్శి నరేందర్ తో పాటు కుట్ర దారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని చుక్క గంగారెడ్డి సూచించారు. మండల పంచాయతీ అధికారికి కూడా మరోసారి పిర్యాదు చేస్తూ తప్పుడు సమాచారంతో నిందితులను కాపాడడం కోసం చచ్చిపోయిన గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా పై తప్పుడు ఆబండాలు మోపడం సరికాదని సూచించారు.తప్పు చేసిన పంచాయతీ కార్యదర్శి నరేందర్ తో పాటు దీని వెనుకాల ఉన్న కుట్ర దారులైన పాలకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేస్తూ, తగిన నష్ట పరిహారం కూడా ఇప్పించాలని ఎంపివో అఫ్జల్ మియా ను కోరినట్లు చుక్క గంగారెడ్డి వివరించారు.లేని పక్షంలో న్యాయస్థానాలను కూడా ఆశ్రయించి ఇలాంటి కుట్రలు మరెక్కడా జరుగకుండా నిందితులకు సరైన కఠిన శిక్ష పడే విధంగా పోరాటం చేస్తూ...తనకు జరిగిన అన్యాయం పై, నష్టంపై ధర్మ యుద్ధం కూడా చేస్తానని పేర్కొన్నారు.

# రికార్డు స్థాయిలో నరసింహుని హుండీ ఆదాయం

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 26 :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి హుండీని గురువారం విప్పి లెక్కించగా 71 లక్షల 53వేల 190 వచ్చినట్లు దేవస్థానము కార్యనిర్వహణాధికారి సంకటల శ్రీనివాస్ తెలిపారు.98 రోజుల హుండీ విప్పి లెక్కించగా మొత్తం ఆదాయము రూ.71,53,190, మిశ్రమ బంగారం 68 గ్రాములు, మిశ్రమ వెండి 7 కిలోల 400 గ్రాములు, విదేశి నోట్లు (32) వచ్చినట్లు తెలిపారు. గతంలో దేవస్థాన చరిత్రలో 98రోజులలో ఇంత ఆదాయం గతంలో ఎన్నడు రాలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కరీంనగర్ సహాయ కమీషనర్,నాయిని సుప్రియ, ధర్మకర్తలు ఎదులాపురం మహేందర్, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, స్థంభంకాడి గణేష్, వొజ్జల సౌజన్య నరేందర్, అవ్వ సుధాకర్, ఉప ప్రధాన అర్చకులు, ఎఫిషియో మెంబర్ నేరళ్ళ శ్రీనివాచార్యులు, సూపరింటెండెంట్ డి.కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, మాజీ దేవస్థాన ధర్మకర్తలు గునిశెట్టి రవీందర్, ఆర్యవైశ్య సంఘం,



కోశాధికారి జక్కు దేవేంధర్ మరియు తిరుమల సేవా గ్రూప్ ఇంచార్జ్ రవీందర్, సభ్యులు కరీంనగర్, ధర్మపురి, లక్షేటిపేట సేవకులు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మేనేజర్, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 26 :** గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం లోని గొల్లపల్లె గ్రామంలో రూ.20లక్షల తో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మొక్క ను నాటారు. అనంతరం రూ.2లక్షలతో



నిర్మిస్తున్న డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, 70లక్షల రైతు కుటుంబాలకు 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల రైతుభరోసా నిధులను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. గొల్లపల్లె గ్రామంలో రూ.21లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పడుతున్నామని, వెల్దుర్తి బావాజీపల్లె రోడ్డు మంజూరైందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ జడ్పిటిసి ఎల్లారెడ్డి, సదాశివరావు, బాల ముకుందం, మాజీ ఎంపిటిసి శంకర్,ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో గాయత్రి, ఏఈ రాజమల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , జూన్ 26 :** 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో భువన్ సర్వే నిర్వహించడం జరుగుతుంది కమిషనర్ మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలో భువన్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు భువన్ సర్వే అనగా ప్రస్తుతం ఉన్న ఇంటి కొలతల ఆధారంగా ఇంటి పన్ను విధించడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్ కుమార్,వార్డు ఆఫీసర్ నిఖిల్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ , ఎండి నిజాం , ధర్మేందర్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూన్ 26 :** అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ దినోత్సవం సందర్భంగా మనోహర్ గార్డెన్స్ మెట్ పల్లిలో ఎస్ ఎస్ సి విద్యార్థులకు మాదకద్రవ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మొత్తం 900 మంది విద్యార్థులు హాజరయ్యారు.సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు, డి.ఎస్.పి మెట్ పల్లి రాములు, సి ఐ మెట్ పల్లి అనిల్ కుమార్, ఎక్సైజ్ సి ఐ వినోద్ కుమార్ సార్,ఎం ఈ ఓ చంద్రశేఖర్ సార్ మరియు బార్ అసోసియేషన్ చైర్మన్లు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## నిందితునికి 6 నెలల జైలుశిక్ష

**చురకలు విలేకరి,జగిత్యాల,జూన్ 26 :** జగిత్యాల పట్టణంలోని విద్యానగర్లో 2018 అక్టోబర్ 30న బొమ్మ గంగరాజు ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నిందితుడు ఎండి.అక్తర్ కు 6 నెలల జైలుశిక్ష, రూ.200 జరిమానా విధిస్తూ గురువారం న్యాయమూర్తి శ్రీనిజ కోహిక్కర్ తీర్పు వెలువరించారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్రావు,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 26 :** అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని మల్లాపూర్ ఎస్ఐ రాజు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేటి యువత పోకడ చేస్తుంటే జీవితమంటేనే మత్తు, మత్తులోనే ఉంది గమ్మత్తు అనుకుంటున్నారు. కానీ నిజానికి జీవితమంటే మత్తుకాదు, జీవితాన్ని చిత్తు, చిత్తుగా ఓడించేది మత్తు అనే నిజాన్ని తెలసుకోవాలన్నారు. ప్రస్తుత యువత గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైందని డ్రగ్స్ వాడినట్టు, అమ్మినట్టు తెలిస్తే కొత్తగా అమల్లోకి వచ్చిన 112కు డయల్ చేసి తెలుపాలని, వారిపై తగిన చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు సూచించారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజమానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 26 :** మత్తు పదార్థాలకు బానిసగా మారి, నేటి యువత తమ విలువైన జీవితాల్ని చిత్తు చేసుకోవద్దని, డ్రగ్స్ పై కఠినవైఖరి అవలంభించాలని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ,మెట్పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మనోహర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వివిధ రకాల మాదక ద్రవ్యాలు విద్యార్థులకు అందుబాటులోకి రావడం దురదృష్టకరం అన్నారు.మాదకద్రవ్యాల దుర్వినియోగ బాధితులకు చట్టపరమైన సేవలు మరియు మాదకద్రవ్యాల ముప్పు నిర్మూలన 2015 పథకం నేటి యువతని రక్షించడం కోసం ప్రభుత్వం రూపొందించినప్పటికి దాని గూర్చి అవగాహన లేక నేటి విద్యార్థులు, యువత మత్తులో చిత్తవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.పోలిసులు కూడా డ్రగ్స్ వాడకం,విక్రయ ప్రాంతాల పై దృష్టి సారించి వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. డ్రగ్స్ ఆకర్షణకు నేటి టీనేజ్ విద్యార్థులు దూరంగా ఉండి, చదువుపై మాత్రమే దృష్టి సారిస్తే భవిష్యత్తు బంగారు మయం అవుతుందన్నారు.అనంతరం పోలీస్శాఖ రూపొందించిన వివిధ నినాదాలు గల పోస్టర్లని ఆయన ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పి అట్లూరి రాములు, సిఐ అనిల్ కుమార్, ఎక్సైజ్ సిఐ వినోద్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, మండల విద్యా అధికారి మేకల చంద్రశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, బార్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల నిర్మూలనపై అవగాహనా ర్యాలీ

**చురకలు విలేకరి, వెల్గటూర్, జూన్ 26 :** జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని వెల్గటూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మాడల్ స్కూల్కుమ్మరిపల్లి విద్యార్థులతో కలసి స్కూల్ నుండి వెల్గటూర్ అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.రాం నరసింహ రెడ్డి హాజరయ్యారు.విద్యార్థులతో కలసి అవగాహన కలిపించే ప్లకార్డ్స్ ప్రదర్శించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరించారు.అలాగే ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్ లాంటి వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, ప్రొహిబిషనరి




సబ్ ఇన్స్పెక్టర్ సతీశ్,వెల్గటూర్ పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-టీజీ ఎన్పిడిసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 26 :** వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని జగిత్యాల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతులు , వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని తెలిపారు. తెగిపడిన, వేలాడుతున్న,వదులుగా,తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టీజీ ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ.1912 ద్వారా తెలియచేయగలరన్నారు.ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెం, వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని,కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు.కనుక స్తంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు,రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పశువుల యజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్తంభాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఒక వేళ కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలని కోరారు.ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగం చాలన్నారు.సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్కు గురై చనిపోతున్నారు.ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆత్మతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు.షాక్కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమన్నారు. వినియోగదారుల గృహలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల,నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించకపోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయన్నారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపుసెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని,ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చన్నారు. రైతులు, వినియోగదారులు స్వయంగా చిన్న మరియు పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారని, విద్యుత్ కంచెల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, రైతులు అప్రమతంగా ఉండాలని , ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరారు. విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు,ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమన్నారు. మోటారు రిపేరు అర్హత గల ఎలక్ట్రీషియన్తో రిపేర్లు చేయించాలని, వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో నాణ్యత గల,అతుకులు (జాయింట్స్) లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించాలని, గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి వారి సేవలను పొందాలన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 26 :** మెట్ పల్లి మండలం లోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన దేశవేని సాయన్న గత కొన్నిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండడంతో గురువారం అతని సర్జరీ నిమిత్తం దేశవేని సాయన్న కుటుంబానికి శ్రీకృష్ణ యాదవ పెద్ద సంఘం ఆధ్వర్యంలో సహాయం అందించారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో రూ.61000లను అందజేశారు.

## రంగారావుపేట్ శివారులో హైనా సంచారం



**చురకలు విలేకరి,మెట్పల్లి రూరల్, జూన్ 26 :** మండలంలోని రంగారావుపేట్ శివారులో హైనా సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు వెల్లడించారు.గురువారం గ్రామ శివారులోని తాతమ్మ గుడి సమీపంలో భూమిపై ఉన్న పాదముద్రలను గమనించి గ్రామస్తులు అటవీశాఖ అధికాలకు సమాచారం అందించగా పాదముద్రలను గుర్తించి హైనా జంతువు పాదముద్రలుగా గుర్తించారు.గతంలో చిరుత సంచరిస్తుందని గ్రామస్తులు ఆందోళన చెందగా హైనా జంతువుగా గుర్తించి ముందు జాగ్రత్తగా ఆ ప్రాంతం వైపు వెళ్ళొద్దని గ్రామస్తులకు అధికారులు సూచించారు.

## టీబీ వ్యాధిపై అవగాహన



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 26 :** మండలంలోని నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఇంపాక్ట్ ఇండియా వారు గురువారం ఏర్పాటు చేసిన టి.బి ఛాంపియన్స్ శిక్షణా కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా ఉప వైద్యారోగ్య అధికారి డాక్టర్.ఎన్.శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.బి వ్యాధి లక్షణాలు,నిర్ధారణ పరీక్షలు, చికిత్స, వ్యాధి రాకుండా జాగ్రత్త లు, టీకాలు, పోషకాహారం గూర్చి వివరించారు. మాదకద్రవ్యాల నిరోధక దినము సందర్భం పురస్కరించుకుని మత్తు పదార్థాల వినియోగం నుండి బయట పడు విధానాలు, చికిత్స, నిరోధం గూర్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారిణిలు డాక్టర్.ఎస్.శివకుమారి, డాక్టర్.అస్మా తరుణం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్లంకి శ్రీనివాస్, హెచ్. ఇ.ఓ సతీష్ కుమార్,ఆరోగ్య పర్యవేక్షకులు, వెంకటేష్,సులోచన, హేమలత, ఆశా కార్యకర్త లు, వివిధ గ్రామాల నుండి వచ్చిన టి.బి ఛాంపియన్ లు, ఇంపాక్ట్ ఇండియా సంస్థ డిస్ట్రిక్ట్ లీడ్ రవి,, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ డి. అనిల్ లు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయునికి అభినందనలు



**చురకలు విలేకరి,జగిత్యాల, జూన్ 26 :** సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు.అనంతుల రవీందర్ డాక్టరేట్ పొందిన సందర్భంగా టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు తిరుకోవేల శ్యాం సుందర్, ప్రధానకార్యదర్శి అంబటి భూమేశ్వర్లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గిరిజనులకు ప్రభుత్వ పథకాలు చేరవేయడమే ధర్తి లక్ష్యం

**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 26 :** గిరిజనులకు ప్రభుత్వ పథకాలు చేరవేయడమే ధర్తి పథకం యొక్క లక్ష్యమని జగిత్యాల జిల్లా గిరి జన అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని ధావన్ పెల్లి గ్రామంలో ధర్తి ఆబా జంజాతియా గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అనే రెండు కీలక పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జూన్ 15న అధికారికంగా ప్రారంభిం చబడిన ఈ ప్రచార కార్యక్రమం పక్షం రోజుల పాటు కొనసాగుతుంది. ఆధార్ కార్డుల రూపంలో గిరిజన వర్గాలకు ప్రాథమిక పత్రాలను అందించడం,



నమోదు ద్వారా ఆయుష్మాన్ భారత్ కార్డులు, అటవీ హక్కుల చట్టం, పెన్షన్ ఖాతాలు అలాగే జన్ ధన్ ఖాతాలను తెరవడం దీని ముఖ్య ఉద్దేశ్యాలలో ఉన్నాయన్నారు.కేంద్రం ఈ వేడుకను నవంబర్ 15, 2024న బిర్సా ముండా జయంతి సందర్భంగా ప్రారంభించి ఈ వేడుకలు స్వాతంత్ర్య పోరాటానికి గిరిజన నాయకుడు,గిరిజన సమాజం చేసిన కృషికి నివాళి అని కొనియాడా రు.వలసవాద వ్యతిరేక గిరిజన నాయకుడు బిర్సా ముండా పేరు మీద ఈ పథకానికి ధర్తి ఆబా (భూమి పిత) అని పేరు పెట్టారని గిరిజనులకు వివరించారు.ధర్తి ఆబా గొడుగు పథకం ద్వారా హాస్టళ్ల నిర్మాణం,గ్రామీణ విద్యుదీకరణ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణం,పశువుల మద్దతు, మత్స్యకారుల మద్దతు వంటి కొన్ని సంక్షేమ చేపడతారు.అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్,జిల్లా పశువైద్యా ధికారి వేణుగోపాల్,జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, తహసీల్దార్ నాగర్జున, ఎంపీడీవో చిరంజీవి, వైద్యులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే 29వ వార్డ్ చిత్తడే

**-ఒక వైపు మురుగునీరు...**
**మరోవైపు నేలను తాకుతున్న విద్యుత్ తీగలు**
**-ప్రమాదపు అంచున వార్డు ప్రజలు**
**-29వార్డు ప్రజల దుస్థితి**

**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 26 :** పట్టణ శివారు ప్రాంతాల్లో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతారు అక్కడ వసతులు సరిగా లేక రవాణా వ్యవస్థ మురికుకాలువలు నిర్మణాల దశలో ఉంటాయి కాబట్టి వర్షాకాలం చినుకు పడితే చిత్తడిగా మారిపోతుంది. అది సహజమే. కానీ పట్టణం లో ప్రతి వార్డు సమస్యల నిలయాలు. స్వచ్ఛ కోరుట్ల పేరిట ఎన్నో అవార్డులు అందుకొని కోట్ల నిధులు వచ్చిన అభివృద్ధి మాత్రం శూన్యముగానే కనిపిస్తుంది. మచ్చుకు ఈ రోజు పట్టణంలో అత్యాధునిక నిర్మాణాలు ప్రముఖులు నివసించే, పాఠశాలలు, హాస్పిటల్ లు,ఇతర వార్డులకు వెళ్లే ప్రధాన దారులు గల చిన్న వర్షం పడితే 29 వ వార్డ్ ఎలా ఉంటుందో తెలుసుకుందాం.

**ప్రమాదకరంగా విద్యుత్ తీగలు**

పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలో రథాలపంపు ఏరియా 29 వ వార్డులో విద్యుత్ స్తంభాలకు కేబుల్ ,ఇంటర్నెట్ తీగలు కిందకు వ్రేలాడుతూ పాదచారులకు వాహన దారులకు ఇబ్బందిగా మారాయి.ఇంట్లో నుండి బయటకు రాకుండా అడ్డుగా ఈ తీగలు



ఉండటం గమనార్హం.కొన్ని రోజులుగా ఈ విదంగా ప్రజలకు అసౌకర్యంగా ఉన్న వీటిని తొలగించడం లో జాప్యం ఎందుకు జరుగుతుందో విద్యుత్ అధికారులకు తెలియాలి.పోల్ చార్జీలు ఇచ్చి పుచ్చుకోవడం లో ఏమైనా అంతరాయం కలిగిందో మాకెందుకులే అనే నిర్లక్షమో తెలియదుకాని వార్డు ప్రజలకు రాకపోకలు జరిపే వారికి ఇంటికి అడ్డుగా ఉన్న ఈ తీగలు తొలగించక పోవడం ఈ సమస్య గురించి ఎవరికి చెప్పాలో తెలియక సతమతమౌవుతున్నారు. కేబుల్ ఆపరేటర్ల పైన మక్కువనా ఇంటర్ నెట్ వారిపైన మక్కువనా లేక వీరివురు ఇచ్చే మామూళ్ల పైన మక్కువనా అని విద్యుత్ అధికారుల తీరుపైన వార్డు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా పట్టణంలో ప్రతి ఏరియాలో ఇలాంటి పరిస్థితులే కనిపిస్తాయి. ఇప్పటికైనా కరంటోళ్లు గజిబిజిగా విద్యుత్ స్తంభాలకు వేలాడదీసిన తీగలు సరిచేస్తారో లేదో వేచి చూద్దాం.

**చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడే**

వివరాల్లోకి వెళితే కోరుట్ల



పట్టణంలో బస్టాండ్ జాతీయరహదారిని ఆనుకొని ఉన్న 29వ వార్డ్ లో చిన్న వర్షానికే ప్రతి గల్లీ బురద మయం అవుతుంది.ఈ వార్డులో వర్షపు నీరు మురికినీరు నిలిచి దోమల బెడద అధికం అయింది.అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. డ్రైనేజీలు సరిగా లేక వర్షాలు కురిస్తే ఈ రోడ్లన్నీ వాగులను తలపిస్తాయి.వర్షాలు వెలిశాఖ ఆ నీరు బురద వారం రోజులైనా నిల్వవుం టుంది.ఇలా నిల్వఉన్న నీటిలో మురిగు కాలువలనీరు కలసి ప్రజలు అనారోగ్యా లకు గురవుతున్నారు.వీటి నుండి వచ్చే దుర్వాసన ,ఇళ్ల ముందు నిలిచిన వర్షపు మురుగునీరు నిల్వ ఉండటంలో దోమలబెడద, ఈగల బెడద అధికంగా ఏర్పడి విష జ్వరాలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ వార్డులో టీచర్స్ క్లబ్ రోడ్,జెమిని కాంప్లెక్స్ రోడ్ లో ఒక నీటి కుంటను తలపించే మురుగు నీటి నిల్వలు మనకు కనిపిస్తుంటాయి.నిత్యం రద్దీగా ఉండే అధికారుల ప్రజా ప్రతినిధుల తిరిగే 29 వ వార్డులో ఇలాంటి పరిస్థితి ఉంటే పట్టన శివారు ప్రాంతాల్లో ఉండే కాలనీల పరిస్థితి చెప్పనవసరం లేదు. ప్రజలు హాస్పిటల్ లకు స్కూల్ లకు పట్టణంలోని కూరగాయల మార్కెట్ కు ఈ వార్డు తర్వాత ఉన్న ఇతర వార్డులకు వెళ్లే ప్రధాన దారుల్లో కంపు కొట్టే వాతావరణం ఏర్పడితే స్వచ్ఛ కోరుట్ల పట్టణ ప్రణాళిక ల పేరుతో వస్తున్న నిధుల ఏమైనట్లో ఆలోచిం చాల్సిన విషయం.ఇది మున్సిపాలిటీయా మురికి పాలిటియా అని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**29 వార్డు సమస్య లపై పాలకులు దృష్టి పెట్టాలి**

**తోట రాజేష్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు**

డ్రైనేజి నిర్మణాలలో నాణ్యత లోపం ఇష్టారీతిన నిర్మించడంతో మురికిక్కా లువల నీరు ఇళ్ల ముందు రోగాలకు కారణం ఆతున్నాయి.దోమల బెడద దుర్వాసనలతో సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. డ్రైనేజి లపై కట్టే చిన్న కల్వర్టు రోడ్డు కంటే ఎత్తులో ఉండి మురికి వర్షపు నీరు నిల్వవుంటుంది.ఈ నిర్మాణాలు కాసుల కోసం కాకుండా ప్రజారోగ్యం పై ప్రభావం పడకుండా ఉండేలా ఉండాలి.గత మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఏళ్లుగా వార్డ్ సభ్యులుగా ఉన్న వార్డు అభివృద్ధికి చేసిందేమిలేదు.వార్డ్ ప్రజల బాగోగులు పక్కకు వదిలేసి కమీషన్ల కోసం పని చేశారు. వార్డు మురికి కూపాలుగా మారిన పట్టించు కోలేదు అధికారాన్ని వ్యాపారంగా చూశారు తప్ప ప్రజావా సరాలను పట్టించుకోలేదు.సీసీ రోడ్ల డ్రైనేజిలు నిర్మించిన కొంత కాలనికే పెచ్చులు డిపోయాయి.విద్యుత్ స్తంభాల తీగలు పాదచారులకు తగిలి ప్రమాదాల సంకే తాలుగా దర్శనమిస్తున్నాయి. అధికా రులు ఇప్పుడైనా కళ్ళు తెరిచి తీగలు సరిచేసి,మురికి నీరు నిల్వవుండకుండా ప్రత్యేమ్నాయము చూడాలి.

# సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఎండి ముక్రం

**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 26 :** కార్మిక, కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే పోరాటం చేసే పక్షపాతి ఎండి ముక్రం ను సిపిఐ కోరుట్ల పట్టణ కార్యదర్శిగా ఎన్నుకు న్నారు.గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోరుట్ల పట్టణ మహాసభ



బుధవారం నిర్వహించగా తదుపరి జరిగిన నూతన కౌన్సిల్‌ను ఎన్నుకు న్నారు. సభలో ఎండి ముక్రంను సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఎన్నుకోగా, కోరుట్ల పట్టణంలోని 33 వార్డులలో సిపిఐని బలోపేతం చేస్తామని తెలిపారు. సిపిఐ జిల్లా నేతలు వెన్న సురేష్, చెన్న విశ్వనాథం, మహమ్మద్ మౌలానా, సుతారి రాములు, ఎన్నం రాదా, అశోక్ తదితర నేతలు ఎండి ముక్రంను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో మహమ్మద్ అలీ ,తిపర్తి రమేష్ ,రామిల్ల రాంబాబు, సాంబార్ మహేష్ సమీర్ ,అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడిగా కూర్మాచలం ఉమా మహేష్



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 26 :** జగిత్యాల బీ.సీ న్యాయవాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ సూచన మేరకు నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తానని, సంఘ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 26 :** గొల్లపల్లి మండల కేంద్రంలో ని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాలు సమర్పించారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో పోచమ్మ బోనాలు సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా విశ్వబ్రాహ్మణ అందరూ పోచమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ కోటి భూమయ్య, భాస్కరాచారి, వెంగలాపూర్ మాజీ సర్పంచ్ బలబత్తుల అనిత, దేవరకొండ శ్యామ్, కర్ణాకర్, రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 26 :** మెట్ పల్లి మండలంలోని బండ లింగాపూర్, మేడిపల్లి, రాజేశ్వరావుపేట్, సత్తకపల్లి,వేంపేట్,ఆత్మకూర్, ఆత్మనగర్, రామలచ్చక్కపెట్ మరియు కొండ్రీకర్ల గ్రామాల్లో చెందిన ప్రభుత్వ పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఆద్వర్యంలో దాదాపు145 మంది పేద విద్యార్థులకు రాత పుస్తకాలను,పెన్స్ ఇతర సామాగ్రినీ అందజేశారు. అన్ని దానాల కన్నా విద్యాదానం చాలా గొప్పదని పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ట్రస్టు సభ్యులను ఆయా గ్రామస్తులు అధ్యాపక బృందం అభినందించారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్ గౌడ్,అమ్ముల లక్ష్మణ్, పింజారి హరీష్,సన్నీ, రవి తేజ, సతీష్ లు ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూన్ 26 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని 24,17వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గురువారం మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం శంకుస్థాపన చేసి, భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్, 24 వ వార్డు ఇంచార్జిలు కంబ సురేష్, రంగు అశోక్, 17 వ వార్డు ఇంచార్జ్ దుర్గం శేఖర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మహాధర్నాపై మహిళల మండిపాటు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 26 :** ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే కట్టబెట్టారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నేతలు మహాధర్నాకు పూనుకోవడంపై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన మహిళల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది.కోపోద్రిక్తులైన మహిళలు గురువారం మానకొండూర్ మండల కేంద్రానికి తరలి వచ్చి ఆందోళన చేపట్టడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అకవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారంటూ బీఆర్ఎస్ పార్టీ వాళ్లు మహాధర్నా చేపట్టడాన్ని నిరసిస్తూ మహిళలు ప్రధాన రహదారిపై ఇందిరమ్మ ఇళ్ల నమూనా బొమ్మలతో రోడ్డుపై ధర్నా అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లపై తప్పుడు ఆరోపణలు చేయడంపై ఆగ్రహిస్తూ మహిళలు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు వ్యతిరేకంగా మహిళలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమకు ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని, చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుంటే గిట్టని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుమ్మెత్తి పోశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు రావడం బీఆర్ఎస్ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కట్టించి ఇవ్వని బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని వారు నిలదీశారు.అధికారంలోకి వచ్చిన 18 నెలలకే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుంటే బీఆర్ఎస్ నేతలకు కంటగింపు ఉందని వారు విమర్శించారు.నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు దక్కకుండా చేసే గులాబీ నేతల కుతగిన శాస్తి చేస్తామని వారు హెచ్చరించారు.ఇదిలా ఉండగా, రాస్తారోకోతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి, పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళనకారులను రోడ్డుపై నుంచి చెదరగొట్టారు .అనంతరం వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.అయినప్పటికీ మహిళలు ఇంకా వస్తూనే ఉండటంతో ఆ ప్రాంతం మహిళలో నిండిపోయింది. దీంతో మహిళలు మరింత ఉత్సాహంతో రసమయి బాలకిషన్ కు వ్యతిరేకంగా మరోమారు ఆందోళనకు ఉపక్రమించారు.ఒక వైపు బీఆర్ఎస్ వాళ్ల ధర్నా, మరో వైపు ఆ ధర్నాకు వ్యతిరేకంగా మహిళలు ధర్నా చేస్తుండటంతో వాతావరణం వేడెక్కిపోయింది.పోలీసులు అప్రమత్తమై ఆందోళన చేస్తున్న మహిళలను,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి వాహనాల్లో పోలీసు స్టేషన్ కు తరలించారు. పరుగు తీస్తున్న వారి వెంటబడి పట్టుకొని వాహనాల్లోకి ఎక్కించారు. మహిళలను అరెస్టు చేసే విషయంలో పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ హంగామా చేశారు.మహిళల ఆందోళనపై పోలీసులు ఆంక్షలు విధించడం, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న మహిళను బలవంతంగా లాక్కెళ్లి పోలీసు వాహనాల్లో ఎక్కించడం విమర్శలకు తావిస్తోంది. అరెస్టు చేసిన వారినంతా వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. అరెస్టయిన వారిలో మానకొండూర్,తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,బండారి రమేశ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, గోపు మల్లారెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి,బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము,రమేశ్, రేమిడి తిరుపతి, బండి మల్లేశం, కోంద్ర సురేష్,మదుపు ప్రేమ్ కుమార్,కనకం అశోక్,శ్రీనివాస్ రెడ్డి, కనకం లక్ష్మణ్,సాయిరి దేవేందర్, మల్లికార్జున్,సహదేవ్, రామకష్ణ, పోతుగంటి శ్రీనివాస్,బి.శ్రీధర్, ఎం.తిరుపతిరెడ్డి,భోళ్ల మురళీధర్, చిరంజీవి తదితరులు ఉన్నారు.

**పోలీసుల తీరుపై ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆగ్రహం**

ఇదిలా ఉండగా, మానకొండూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన మహిళలు చేపట్టిన ధర్నాకు పోలీసులు అడ్డుచెప్పడం, ఆందోళనకారులను లాక్కెళ్లి వ్యాన్లలో ఎక్కించడంపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే పోలీసుల నిర్వాకాన్ని డీజీపీ దృష్టకి తీసుకు వెళ్లారు. అంతేకాకుండా ఈ విషయంలో ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# చేరికలకు ఆహ్వానం.... తలుపులు తెరిచిన ఎంఐఎం

**-కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో చేరికలకు గ్రీన్ సిగ్నల్**
**అధినేత ఓవైసీ**
**-గులాం అహ్మద్ హుస్సేన్ కు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఆదేశం**



**చురకలు విలేఖరి,కరీంనగర్, జూన్ 26 :** రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఎంఐఎం పార్టీని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సంస్థాగతంగా బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సంస్థాగతంగా నిర్మాణ పరంగా బలోపేతం చేయాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను ఆదేశించారు. గురువారం ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీని హైదరాబాద్లోని ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం దారుస్సలామ్ లో గులాం అహ్మద్ హుస్సేన్,ఎంఐఎం పార్టీ నగర సహాయ కార్యదర్శి హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వివిధ పార్టీల నుండి చేరబోయే వారిని ఎంఐఎం పార్టీలోకి ఆహ్వానించాలని ఉమ్మడి జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, పెద్దపల్లి, గోదావరిఖని, రామగుండం, సిరిసిల్ల, హుజురాబాద్, జమ్మికుంట, వేములవాడ, కరీంనగర్ మున్సిపల్ పరిధిలో విస్తృతంగా చేరికల కార్యక్రమాన్ని చేపట్టాలని, తమ అధినేత ఓవైసీ స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారని, గులాం అహ్మద్ వివరించారు. ఇతర పార్టీల నుండి చేరేవారికి ఎంఐఎం లో తలుపులు తెరిచి ఉన్నాయన్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలోని సెక్యులర్ నాయకుల తోపాటు ఎస్సీ ఎస్టీ, బీసీ నాయకులను సైతం ఎంఐఎంలో చేరికలకు ఆహ్వానం ఉంటుందని సామాజిక న్యాయమే లక్ష్యంగా అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు పేర్కొన్నారు.త్వరలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని మున్సిపల్ ఏరియాల్లో పర్యటించి ఎంఐఎం లో చేరబోయే వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు.జిల్లాలో నిర్ణయాత్మక శక్తిగా ఎంఐఎంను బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని తమ అధినేత ఆదేశించినట్లు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 26 :** రాజన్న సిరిసిల్ల జిల్లా సుభాష్ నగర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బాబు-పర్వీన్ ల కూతురు అయేషా వివాహం సందర్భంగా గురువారం 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు 25 కిలోల బియ్యం అందించి నూతన వధువును ఆశీర్వదించి వివాహా మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వధువు బంధువులు ఫారుఖ్ హర్షం వ్యక్తం చేస్తూ మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు కు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,ఎర్రం(బస్సు) మల్లయ్య, కొక్కుల నర్సయ్య,ఆడెపు కృష్ణ, గోక లక్ష్మిరాజాం,కోదూరి మల్లేశం, గోక సురేష్,గోక భాస్కర్,వోడ్నాల అనిల్, కొండి రాజు మరియులివధువు బంధువులుల పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం



**చురకలు విలేకరి, వెల్గటూర్, జూన్ 26 :** మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ ల్లో అంతర్జాతీయ మాధకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పాటశాలలో ప్రపంచ మాధకద్రవ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దన్నారు.కళాశాల, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్న విక్రయిస్తున్న ఆ సమాచారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1908 కు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాధకద్రవ్యాల పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 26 :** ధర్మపురి పట్టణానికి చెందిన బుగ్గారపు శ్రీనివాస్ మాతృమూర్తి బుగ్గారపు సులోచన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ధర్మపురి పట్టణంలోని తెనుగువాడకు చెందిన గాడిచర్ల హిమశ్రీ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, గురువారం పరామర్శించారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయ్యోరి రాజేశ్,సంగి శేఖర్,ఎస్డి అసిఫ్,స్తంభంకాడి మహేష్,రాజన్న తదితరులున్నారు.

# సూపర్వైజర్స్ జిల్లా యూనియన్ కమిటీ నియామకం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 26 :** జిల్లాలోని ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ జగిత్యాల జిల్లా యూనియన్ కమిటీ నియామకం కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా అధ్యక్షురాలు మమత , ఉపాధ్యక్షురాలు శైలజ, కార్యదర్శి రాజశ్రీ, సంయుక్త కార్యదర్శి రాధిక, కోశాధికారి పవిత్ర, ప్రోగ్రాం ఆర్గనైజర్స్ లత, ఉమా,సహాయ కోశాధికారి భాగ్యలక్ష్మి, ఈసీ మెంబర్స్ సుధారాణి, కుసుమ, షమీం సుల్తానా, స్వరూపారాణి, ప్రతిభ లను జగిత్యాల జిల్లా యూనియన్ మెంబర్స్ గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా అసోసియేషన్ సభ్యులు డి డబ్ల్యూఓ,పి.డి నరేషను కలిశారు.అనంతరం డిడబ్ల్యూఓ నరేష్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని అన్ని మండలాల గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**-కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు**

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జూన్ 26 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అలాగే కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు. గురువారం మంథనిలో సంస్థ గత ఎన్నికల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్ళాలనీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశాన్ని గురువారం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఆజ్మతుల్లా హుస్సేన్, టీపీసీసీ పరిశీలకులు సంగీతం శ్రీనివాస్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మంథని నియోజకవర్గంలోని మంథని మండలం, మంథని మున్సిపాలిటీ,ముత్తారం మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు మరియు నామినేటెడ్ పదవుల ఆశవాహుల నుండి వారు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భం గా టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతం గా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తుంద న్నారు.పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని సూచిం చారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయని, వేలాది మంది కార్యకర్తలకు పదవులు దక్కే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిలీ ప్రసాద్, శశి భూషణ్ కాచే, ఒడ్నాల శ్రీనివాస్, మంతెన సత్యం, గోటికార్ కిషన్ జిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమాజంలో మార్పు , చైతన్యం కోసం ఏబిజిపి

**-రాష్ట్ర కార్యదర్శి బి.చంద్రశేఖర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 26 :** సమాజంలో మార్పు, చైతన్యం కోసం అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్ నిరంతరం పనిచేస్తుందని ఏబి జి పి రాష్ట్ర కార్యదర్శి బి. చంద్రశేఖర్ తెలిపారు.ఏ బి జి పి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు.నేటి సమాజంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా అవగాహనా సదస్సులు నిర్వహించడం, సైబర్, క్రైమ్ ల పైన అవగాహనా పెంపొందించడానికి ఏ బి జి పి తగిన కార్యచరణలతో ముందు కొనసాగాలని తెలిపారు.రైతులకు విత్తనాలు, పేస్టిసైడ్స్ కొనుగోలు సమయంలో చూసుకోవాల్సిన అంశాలను తెలియపరచాలని సూచించారు.ఆన్లైన్ గేమింగ్ లపైన అవగాహనా సదస్సులు చేపట్టాలని,ప్రజలను చైతన్యం చేసే దిశగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని సమావేశంలో చర్చించారు .అనంతరం జూన్ 8వ తేదీన జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశ వివరాలు రాష్ట్ర కార్యదర్శి బి. చంద్రశేఖర్ తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్, జిల్లా బాద్యులు నలువాల రాజేందర్,సురభి శ్రీధర్, సత్యనారాయణరావు,హరి ప్రసాద్,తిప్పర్తి శ్రీనివాస్, రాజశేఖర్,మాణితేజ, అశోక్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తే కఠిన చర్యలు

**-బాధ్యులపై క్రిమినల్ కేసులు**

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 26 :** నిషేధిత జాబితాలోని సర్వే నెంబర్లలో గల భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, బాధ్యులపైన అధికారులపై కేసులు నమోదు చేయిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరపాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుండి పంపించిన ప్రతి నిషేధిత జాబితా సర్వే నెంబర్లను క్రోడీకరించి సమగ్ర జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ప్రభుత్వ స్థలాలు రిజిస్ట్రేషన్ చేయడం వల్ల కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.క్షేత్రస్థాయిలో సందర్శించి విచారించిన తర్వాతే గ్రామాల్లో ఇండ్లను, భూములను మ్యూటేషన్ చేయాలని ఆదేశించారు. ఉన్న స్థలం కంటే ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడం, తప్పుడు ధృవీకరణ పత్రాలు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. గిఫ్ట్ మ్యుటేషన్ చేసినప్పుడు కుటుంబ సభ్యుల అందరి సమ్మతి తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల పరిధిలో రిజిస్ట్రేషన్ల పట్ల జాగ్రత్తతో వ్యవహరించాలని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఇష్టం వచ్చిన రీతిలో పంచాయతీ సెక్రటరీలు నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నెంబర్లు కేటాయిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రెండు రోజుల్లోగా ఆన్లైన్ పూర్తి చేయాలని తెలిపారు. దరఖాస్తు క్లోజ్ చేస్తే సంబంధిత అర్జీదారుకు సవివరమైన సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇంటికి ఇసుక సరఫరాకు సంబంధించి టోకెన్ జారీలో తేదీ, సమయం ఖచ్చితంగా తెలియజేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సమయంలో ఖచ్చితంగా లింక్ డాక్యుమెంట్లను, హద్దులను పరిశీలించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తే నిబంధనల ప్రకారం బాధ్యులపై క్రిమినల్ చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను నమోదు అయిన రిజిస్ట్రేషన్ సంబంధిత క్రిమినల్ కేసుల గురించి వివరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్,రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటిలోకి దూసుకెళ్ళిన కారు

**-ఇంటిగోడకు పగుళ్ళు**

**-కుటుంబసభ్యులు సురక్షితం**

**-తాగిఉన్న కారు డ్రైవర్ ను చితకబాదిన గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 26 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ బైపాస్ రోడ్డుకు ఎదురుగా ఉన్న కుడివైపు పెద్ద మలుపు వద్ద బాగుమడి ఏకాంభరం అనే వ్యక్తి ఇంట్లోకి గురువారం 4-30గంటల సమయంలో అతివేగంగా కారు దూసుకెళ్లింది.ఈ సంఘటనలో ఇంటికి పగుళ్లు వచ్చాయి. వేములవాడ నుండి రగుడు వెంకటాపూర్ బైపాస్ రోడ్డుద్వారా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు వెళుతున్న AP 23P 8118 నెంబర్ గల కారు వెంకటాపూర్ బైపాస్ రోడ్డుకు ఎదురుగా ఉన్న గుర్రపోల్ల వాడలోని బాగుమడి ఏకాంభరంకు చెందిన ఇంటిలోకి కారు దూసుకెళ్లింది.ఆ సమయంలో అతని కుటుంబ సభ్యులు ఇంటి పక్కన కూర్చుండి ఉండడంతో ఆ కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడ్డారు, లేకుంటే భారీ ప్రాణ నష్టం జరిగి ఉండేదని ఆ కాలనీవాసులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సంఘటనతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.పీకల దాకా మద్యం సేవించి కారును అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఈ ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను కోపోద్రిక్తులైన గ్రామస్తులు చితిక భాదారు ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కారులో ఉన్న మద్యం బాటిళ్లను కారును పోలీస్ స్టేషన్కు పోలీసులు తరలించే ప్రయత్నం చేయగా గుర్రపోల్ల కాలనీ ప్రజలు ఆ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు కారును ఇంటిని ఢీకొట్టిన వ్యక్తి వచ్చేంతవరకు కారు ఇక్కడి నుండి కదిలేది లేదని ఆందోళనకు దిగారు.దీంతో చేసేది ఏమీ లేక తప్ప తాగి ఉన్న కారు డ్రైవర్ ను అందుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.కారు డ్రైవర్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా భీంగల్ కు చెందిన వాడిగా పోలీసులు అనుమానిస్తున్నారు ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉన్న ఊరికి చేసే సేవ..

# కన్న తల్లికి చేసే సేవ ఒక్కటే




**-లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 26 :** ఉన్న ఊరికి కన్నతల్లికి చేసే సేవ ఒకటే అని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడుసాన రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 100 విద్యుత్ బల్బులను గ్రామ కార్యదర్శి అంబటి శంకర్ కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చాలాచోట్ల విద్యుత్ దీపాలు లేక చీకటి మయంగా మారడంతో గ్రామ కార్యదర్శి అంబటి శంకర్ మరియు కారోబార్ ర్ల భూమయ్య లు 100 విద్యుత్ దీపాలు అందజేయాలని కోరినట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. దీంతో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 విద్యుత్ దీపాలను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. జూలపల్లి గ్రామానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అలాగే మరిన్ని సేవలు చేస్తానని రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లయన్ మచ్చగిరి రాము, లయన్ రెబల్ రాజు ,లయన్ బండ సాయి, శంకర్, లయన్ చొప్పరి సంతోష్ లయన్ జబ్బార్ ఖాన్, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.